# భార్యావిజయం

## అరెక్ కావ్య

ప్రనికిరాని వస్తువుల్ని పారేస్తే ఇల్లు విశాలంగా వుంటుంది.

అక్కర్లేని మనుషుల్ని వొదిలేస్తే జీవితం ప్రశాంతంగా వుంటుంది.

సయించని కూరని తినలేం.

ఇష్టంలేని దుస్తుల్ని వేసుకోలేం.

వసతిలేని ఇంట్లో వుండలేం.

అలాగే ఇదీనూ

ఏదీనూ?

ఎడ్జస్ట్‌కాలేని జీవిత భాగస్వామినితో బ్రతకలేం, అందుకే వొదిలేయటం.

అరె బాప్రేరే! ఎంత సాహసం.

అందుకే ఇది జీవితం.

శ్రీమాలి అప్పుడే స్థిరంగా నిశ్చయించేసుకున్నాడు.

ఏమిటనీ?

కాళిందిని వొదిలేయాలనీ! ఆ వెంటనే ఇంకోటికూడా అనుకున్నాడు. మైథిలిని పెళ్ళిచేసుకోవాలని.

అనుకున్నది చేయటం అతనికి అట్టే టైం తీసుకోవటం అలవాటులేదు.

అయితే తెల్సుకోలేకపోయాడు.

తొందరపడ్తున్నాడని.

మరెప్పుడంటే తెల్సుకుంది.

సరిగ్గా అప్పుడు.

మొదటి రాత్రి గదిలో తలొంచుకుని తలుపు దగ్గర నిలబడలేదు మైథిలి. టేబుల్ లైట్ వేసుకుని ఛేజ్ నవల చదువుకుంటోంది.

—"కానీ రేపట్నుంచి నెల్లాళ్ళు మీరు నాక్కన్పించరు. ఆ నెల్లాళ్ళు మిమ్మల్ని తలుచుకుంటూ వుండటానికి నాకో గుర్తుకావాలి. నాకా గుర్తు మీరు మిగల్చటానికి ఇంకా కొన్ని గంటలే మిగిలాయి— ఆమె గొంతులో తపన—

వస్తుందేమోనని చాలాసేపు చూసాడు. రాలేదు. మెల్లగాపిల్చాడు "మైథిలీ"

దానికోసమే ఎదురుచూస్తున్నట్టువొచ్చి అతని పక్కనే కూర్చుంది. తలొంచుకుంది బాగుండదేమో నన్నట్టు.

"ఇదంతా సిగ్గుకాదని తెల్సులే. తలెత్తు" చిన్నగా నవ్వి అన్నాడు.

నిజమేనన్నట్టు నవ్వి దగ్గరకు జరిగింది.

చెవిలో చెప్తున్నట్టు చెప్పింది— "మీకిలా నేను ఇష్టం వుండనేమో! ఇరవై ఆరేళ్ళ నాకు తెల్సు సెక్స్ అంటే ఏమిటో. కానీ ఎలా వుంటుందో మాత్రం తెలీదు. నేను తెల్సుకోవాలనుకున్నది కేవలం నాక్కాబోయే భర్తవల్లనే. భర్తంటే యిష్టం వున్నప్పుడే అది సాధ్యం. అది నేను గ్రహించా. కాని గ్రహించనిది మీమీద యిష్టంకన్నా యింకోటి—ప్రేమవుందని. 'ఐ లవ్ యూ" గుండెల్లో ముఖం దాచుకుంది.

శ్రీమాలికి చాలా బావుంది. ఆమె అలా అనటం.

బాగోనిదేంటంటే—ఆమె చొరవ.

కాళిందితో మొదటిరాత్రి జ్ఞాపకమొచ్చింది.

ఓ గాడ్ ఎన్ని గంటలు గడిచాయో ఆమెని మంచి చేసుకోవటానికి. కానదేంటో— మధ్యలో చాలా పరవశించిపోయింది.

కావాలనుకున్నది అందుకోవటంలో, బాగున్నది బావుందని వొప్పుకోవటంలో తప్పేంవుందనీ?"

మైథిలి అర్ధమైందతనికీ.

"మైథిలీ—ఐలవ్‌యూ" గొణిగాడు.

ఆమె విన్పించుకుందో లేదో తెలీదు.

అప్పుడు కాకుండా కాళింది యింకోకప్పుడు జ్ఞాపకమొచ్చింది. ఎలా అంటే.

* * *

ఆ రాత్రి పదకొండింటికి యింటికొచ్చాడు.

తలుపు తీసిన మైథిలి ముభావంగా చూసింది అతనివైపు.

"సారీ డియర్ సిన్మా సంగతి జ్ఞాపకముంది.

కానీ రాలేకపోయా. ఏమనుకోకు. రేపు వెళ్దాంలే" సోఫాలో కూర్చుని షూస్ విప్పదీసుకుంటూ అన్నాడు.

ఆమేం మాట్లాడలా.

అతను చూస్తూండగానే టికెట్లు చింపి నేలమీద పడేసి వెళ్ళిపోయింది లోపలికి.

కాళిందిక్కూడా ఇలానే కోపం వచ్చేది.

తీక్షణంగా చూసి వెళ్ళి పడుకునేది.

ఎంత బ్రతిమిలాడాల్సి వచ్చేదో. గంటలు కాదు, రోజులు.

'మైథిలీ ఇంతేనా!' చికాగ్గా అనుకున్నాడు.

షవర్‌బాత్ చేసి డైనింగ్ హాల్లోకి వెళ్ళాడు.

ఆమె విసురుగా లేచి వెళ్ళిపోతూ కన్పించింది.

తినబుద్ధికాలేదు.

కానీ—డిషెస్ వూరిస్తూ కన్పిస్తున్నాయి.

అన్నీ యిష్టమైనవే. అంతకన్నా అతనికింకా యిష్టమైంది వేడివేడి అన్నం.

'థాంక్యూ మైథిలీ' అనుకున్నాడు— అలా ఎరేంజ్ చేసినందుక్కాదు. 'కాళిందిలా కాదు మైథిలి' అనుకున్నందుకు.

అలా అనుకున్నది అబద్ధమని తేలిపోవటానికి పట్టిన సమయం – సరిగ్గా ఇరవై నాల్గు గంటలే!

* * *

శ్రీమాలి డిస్టర్బ్‌డ్‌గా కన్పిస్తున్నాడు. అసహనంగా గదిలో అటూ యిటూ తిరుగుతున్నాడు.

రూమంతా సిగరెట్ పొగతో యాష్‌ట్రే నిండా సిగరెట్ పీకల్తో నిండిపోయింది. గమనిస్తూనే వుంది మైథిలి. అలా ఇలాకాని సీరియస్ నెస్ చూసి అతనేదో బాధలో వున్నాడన్పించింది ఆమెకి.

"శ్రీ" ఆప్యాయంగా పిల్చింది. అతనికెంతో యిష్టం ఆ పిలుపు.

పిలుపుకి ఆవైపు చూశాడు.

"ఏంటలా వున్నావేం?" అతనికి ఓదార్పు అవసరమనుకున్నప్పుడు అలా ఏక వచనంతో పిలుస్తుంది. మెత్తగా పలికే ఆ గొంతు సున్నితంగా అతని గుండెని తాకుతుంది.

అలాగే చూస్తూ ఆమెకి ఓ కాగితం అందించాడు.

ఆమె చదువుతోంది.

అతనామె ఫీలింగ్స్‌ని పసికడ్తున్నాడు—చాలా ఆత్రంగా సరిగ్గా ఇక్కడే కదూ – తనకూ కాళిందికి వచ్చిన క్లాష్.

చదివిం తర్వాత ఆ కాగితం అతనికిచ్చేసి వెళ్ళిపోయింది – అతనిముందు నుంచి.

అంటే?

కాళిందిలాగానే మైథిలిక్కూడా కాంప్‌లంటే గిట్టవా?

కాళింది ఎలా మండిపడేది. కాంప్‌కెళ్తున్నా నంటే!

మెడికల్ ఎగ్జిక్యూటివ్ రిప్రజింటేటివ్‌గా తనకిది తప్పదు.

ఎన్నోసార్లు నచ్చచెప్పేవాడు.

వినేదికాదు. అసలదంతా ఎడబాటుకి కల్గే బాధ కన్పించేది కాదు. అనుమానంతో వేధించే మాటలే విన్పించేవి.



''వెధవ కాంపులూ మీరూ, కావాలనే వేయించుకుంటారు. అదెవత్తో అక్కడ వుంది. చూడకుంటే మీకు గుబులు. దాన్ని మరిగి—ఇలా వెళ్ళటం..''

''షటప్'' బిగ్గరగా అరిచాడు. ఉలిక్కిపడ్డాడు తన అరుపుకు తనే. ఎదురుగా కాళింది లేదు. మైథిలి కూడా.

* * *

ఆ రాత్రి — ఆరుబయట సిగరెట్ తాగుతూ కురుస్తున్న వెన్నెల్ని చూస్తూ నిలబడిపోయాడు.

కాంప్ సంగతి తెల్పినప్పట్నించి మైథిలి మాట్లాడటం లేదు. అతను కూడా మాట్లాడించలేదు.

తెల్లారుఝామునే ట్రయిన్. ఆలోచిస్తున్నాడు.

''మంచుకురుస్తోంది. వచ్చిపడుకోండి'' మైథిలి మాటలు విన్పించాయి.

తలుపులేసి లైటార్పి పడుకున్నాడు.

నిశ్శబ్దం...చీకటి...

చీకటి...చీకటి..చీకటి..

నిశ్శబ్దంలో చీకటో చీకట్లో నిశ్శబ్దమో కల్పివున్నట్టు అన్పించింది అతనికి.

మైథిలి భుజంపై చెయ్యేసాడు.

తోసేసింది.

కాలిందికూడా అంతే. విస్సిరికొట్టేది. కసురుకుంటూ మాట్లాడేది. ఎంత చిన్నబోయేవాడో!

మైథిలి సున్నితంగా తోసేసినా—

అదోలా అన్పించింది.

నిస్పృహ ఆవరించింది.

గుండెలపై చేయిపడింది — మెత్తగా మైథిలిది. అయినా కళ్ళు తెరవలేదు అతను.

''నెలరోజులు కాంప్ తప్పదన్న మాట''

''....''

''అంటే నెల వరకూ నా నుంచి మీకు స్వేచ్ఛ'' సాధింపుగా అంది.

''....''

''అయితే నెల్లాళ్ళకన్నమాట వొచ్చేది''

''....''

మౌనంగా వింటున్నాడు. ఏం మాట్లాడినా ఏదైనా అవ్వొచ్చని భయం. కాదు. అయిన అనుభవం.

''ఈ నెల్లాళ్ళూ మీకు మంచి కంపెనీనే దొరకొచ్చనుకుంటా''ఘాటుగా వున్నాయి మాటలు.

''హు కాళిందిలానే మైథిలీనా' అతనలా అనుకోవటం పూర్తికాకముందే మళ్ళీ చెప్పింది'' కానీ రేపట్నుంచి నెల్లాళ్ళు మీరు నాక్కన్పించరు. ఆ నెల్లాళ్ళు మిమ్మల్ని తలుచుకుంటూ వుండటానికి నాకో గుర్తుకావాలి. నాకా గుర్తు మీరు మిగల్చటానికి ఇంకా కొన్ని గంటలే మిగిలాయి— ఆమె గొంతులో తపన— మాటల్లో తడబాటు.

ఆమె వుద్దేశ్యం అతనికి అర్థమవ్వటానికి

అతనికెంతసేపో పట్టలేదు.

వురికే గోదారిలా అతవి హృదయమేకాదు అతమూనూ!

* * *

తెల్లారుఝామున లేచాడు.

ట్రయిన్ టైమౌతోంది.

పనులన్నీ చకచకా కానిస్తున్నాడు.

మైథిలి లేవలేదు.

కాళింది కూడా ఇంతే లేచేదికాదు. మెలుకువగా వుండి కూడా బిగదీసుకు పడుకునేది.

'బట్టలు సర్దుకోవటం మరిచిపోయాడు' జ్ఞాపకం రాగానే వొక్కవుదుటున సూట్‌కేసు అందుకున్నాడు. తెరచి చూస్తే బట్టలు, షేవింగ్‌సెట్టు యింకా కావల్సినవన్నీ ఎక్కడివక్కడ నీట్‌గా సర్దివున్నాయి.

హాయిగా నిద్రపట్టేసింది తనకు. రాత్రంతా కూర్చుని సర్దిందా? మైథిలిపై అనురాగం పొంగింది.

ఆమె నుదుటిపై వొంగి సున్నితంగా ముద్దెట్టుకున్నాడు.

అయినా లేవలేదు.

'వెళ్తున్నా మైథిలీ' చెప్పాడు.

సమాధానం లేదు.

రోడ్డుమీద కొచ్చేసాడు. సూటికేసు పుచ్చుకుని నడుస్తున్నాడు.

వీపుకి ఏదో గుచ్చుకుంటుంటే వెనక్కి తిరిగి చూశాడు.

దూరంగా తన ఇల్లు వాకిట్లో మైథిలీ వెయ్యావుతూ కన్పించింది. కన్పించకపోయినా, అతనికి తెల్సింది. ఆమె కంట్లో సన్నటి కన్నీటి తెర. వెనక్కి పరిగెత్తుకెళ్ళాలన్పించినా రైలింజన్ మోత ముందుకు నడిపించింది బలవంతాన.

* * *

"చెప్పవేం?" అడిగాడు. పరబ్రహ్మం.

"ఏమిటీ?" అన్నాడు శ్రీమాలి.

"అమ్మాయి వుంది. వొద్దా?"

"వొద్దు" వొత్తి పలికాడు శ్రీమాలి.

అప్పుడూ అలానే అన్నావ్ కానీ మర్నాడేవచ్చి అడిగావ్ కావాలని. జ్ఞాపకం చేశాడు పరబ్రహ్మం.

ఔను కాళింది సాధించినా, విసిరికొట్టినా ప్రేమతోనే అనుకున్నాడు. కాని శృతిమించి ప్రవర్తించింది.

ఆరోజూ అంతే

కాంప్‌నుంచి తిరిగి ఇంటికెళ్ళాడు.

ఎంత హింసించింది మాటల్తో.

తన సహనాన్ని పరీక్షించింది.

సంస్కారం మరచి ప్రవర్తించాడు.

వొళ్ళుమండి వూరెళ్ళిపోయాడు దూరంగా. పరబ్రహ్మన్ని అడిగాడు— "విన్నేదో కావాలా అని అడిగావ్. చూశావా! ఇప్పుడు కావాలి"

నవ్వాడు పరబ్రహ్మం. "పిధిదార్న పిలిస్తే వొద్దని దొడ్డిదార్నవచ్చాడటవీలాంటివాడే ఎవడో"

"హాస్యంకాదు. అర్జెంటు" ఆ వేశంగాచెప్పాడు.

పరేసన్నాడు పరబ్రహ్మం.

ఇప్పుడా సంగతి జ్ఞాపకమొచ్చింది పరబ్రహ్మానికి.

"ఐతే వొద్దా?" మళ్ళీ అడిగాడు.

"వొద్దు. అవసరంలేదు"

"మళ్ళీ రేపువస్తావ్ చూడు" రెట్టించాడు బ్రహ్మం.

"రాను. రాననే అనుకుంటున్నా"

"మైథిలీతో సంసారం ఎలా వుంది? కాళిందితోలా కాదా?" అడిగాడు.

"ఇద్దరూ వొకటె సాధింపులో— కాకుంటే కాళింది మాటల్తో, మైథిలీ మౌనంతో.

కానీ తేడా తెల్సిందిలే!

"ఎందులో?" అడిగాడు బ్రహ్మం.

"కాళింది ఏమీ యివ్వకుండా సాధించేది. మైథిలీ అన్నీ అందించి సాధిస్తుంది. మైథిలికి ఆ హక్కువుందవి వొప్పుకుంటున్నా. అందుకే నాకు బాధగాలేదు. మైథిలి సాధింపుకుకాదు, మైథిలి కాళిందిలా కానందుకు" మనఃస్ఫూర్తిగా చెప్పాడు.

అతవిలో తృప్తివి గమనించాడు పరబ్రహ్మం.

"వెళ్ళాలి, మైథిలి ఎదురుచూస్తుంటుంది"

టైం చూసుకుంటూ లేచాడు శ్రీమాలి.

"స్టేషన్‌వరకూ వస్తాపద" అన్నాడు బ్రహ్మం.

ట్రయిన్ కదలింది— మెల్లగా కదుల్తూ.

మైథిల్ని తలుచుకుంటూ కళ్ళు మూసుకున్నాడు.

ఆ తర్వాత ఎప్పుడూ కాళిందివి జ్ఞాపకం చేసుకోలేదు శ్రీమాలి.

*


స్థాపితం 1981 గ్రామ్స్ "SIIMMS" ఫోన్స్ 350, 354

దీ సౌత్ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైనింగ్ అండ్ మైన సర్వేయింగ్

గూడూరు-524101 నెల్లూరు జిల్లా, ఆం.ప్ర.

SIIMMS A.P

1987-88 సం॥ల అడ్మిషనలు ప్రారంభము

• మా సంస్థ నిర్వహించు గ్యారంటి ఉద్యోగఅవకాశములు గల మైనింగు ఇంజనీరింగు కోర్సులలో చేరుటకు. ఎస్.ఎస్.సి. పాసయి, 18 సం॥లు వయస్సువుండుట కనీసార్హత. ఎక్కువ విద్యార్హత మరియు వయసు వున్నవారికి ప్రాదాన్యత.

• దేశంలో మొట్ట మొదట స్థాపించబడి, శిక్షణకొరకు రెండు వ్యంతగనులను కలిగియున్న మాసంస్థ 1986 సం॥లో సాధించిన ఫలితములు దేశంలోని ఇట్టి ఇతర అన్నిసంస్థలు ఇప్పటివరకు సాధించిన మొత్తం ఫలితములకన్న ఎక్కువ.

అప్లికేషన్ మరియు ప్రాస్పెక్టసు కొరకు రూ.10/-లు M.O. చేయండి

ప్రిన్సిపాల్



సకుటుంబంగా చదువుకోడానికి

చక్కని కాలక్షేపానికి

ఆంధ్రభూమి

సచిత్ర మాస పత్రిక

ఆంధ్రభూమి మాస పత్రిక చదవడం మీ ఉత్తమాభిరుచికి నిదర్శనం